IndiaFirst
LIFE INSURANCE

**Publication: City round up** **Date: Sunday, 21st December, 2014**

**Edition: Visakhapatnam**

# విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు

జగదాంబ (సిటీరౌండప్): ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో 'ఆనంద భారత్' పేరిట విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యాపార విభాగాధిపతి వెంకట రంగయ్య పేర్కొన్నారు. సీతమ్మధార ఆంధ్రబ్యాంకు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీల వివరాలు వెల్లడించారు. గడిచిన ఐదేళ్లలో ఎనిమిది వేల కోట్ల రూపాయల వ్యాపారాన్ని చేసిన సంస్థ ఈ పోటీలను సామాజిక సేవలో భాగంగా ఏర్పాటు చేసిందన్నారు. దేశ వ్యాప్తంగా పోటీల్లో పాల్గొనేందుకు సుమారు నాలుగు వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సుమారు 500 దరఖాస్తులను ఎంపిక చేశామని, ఇందులో 74 దరఖాస్తులు విశాఖ విద్యార్థులవేనన్నారు. విద్యార్థుల్లో భారత ప్రభుత్వం విడుదల చేస్తున్న పలు పథకాలు, అంశాల పట్ల విద్యార్థుల్లో అవగాహనను పెంచుతున్నామన్నారు. డిసెంబర్ 8 నుంచి మార్చి 10, 2015 వరకూ ఈ పోటీలు అవగాహనా సదస్సులు నిర్వహించనున్నామన్నారు. విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, శక్తి వనరుల వినియోగం, ఆర్థిక రంగం, సమాజాన్ని మార్పులకు గురిచేస్తున్న పలు అంశాలు అనే విషయాలపై పోటీలు ఉంటాయన్నారు. వీటిలో అత్యంత ప్రతిభను చూపిన 25 గ్రూపులను ఎంపిక చేస్తామని, ఒక్కొక్క గ్రూపులో ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు ఉంటారని తెలిపారు. ఎంపిక చేసిన 25 గ్రూపులకు ఒక్కొక్క గ్రూపునకు రూ.50 వేల చొప్పున పంపిణీ చేస్తామన్నారు. అయితే విద్యార్థులు ఈ ధనాన్ని స్వంతానికి కాకుండా తాము ఏ అంశంపై విజయం సాధించారో అదే అంశాన్ని ప్రయోగాత్మకంగా అమలుచేసేందుకు ఈ ధనాన్ని వినియోగించాలన్నారు. మరిన్ని వివరాలకు www.happyindia.indiafirstlife.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.